


# నవభూమి

## జిల్లా అనుబంధం

17 ఫిబ్రవరి,2025 సోమవారం పేజీలు:6

www.epaper.navabhoomi.in


# చెస్‌లో ఘనాపాఠీ

**కల్లూరు-నవభూమిప్రతినిధి**



మేధావుల క్రీడగా పేరొందిన చెస్లో రాణించాలంటే మెదడు పాదరసంలా కదులుతుండాలి.. చిన్నతనం నుంచీ చలాకీగా, మానసిక ఉత్సాహాన్ని అలవాటు చేసుకున్న ఆ చిన్నారి చెస్లో రాణిస్తోంది. ఉద్యోగులైన తల్లిదండ్రులు, సోదరుని మార్గదర్శకత్వంలో ప్రతిభ చూపుతోంది. ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతూ ఈ విజయాలు సాధిస్తున్న ఆ చిన్నారి పేరు కృతి ప్రీతిక

కృతిప్రీతిక తండ్రి గడ్డం బాలకృష్ణారెడ్డి ఏపీ ఎటపాకలో ప్రత్యేక భూసేకరణ అధికారి (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తున్నారు. తల్లి చల్లా అనితకుమారి కల్లూరులో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు. అన్న రిషి ప్రీతమ్ తృతీయ సంవత్సరం వైద్యవిద్య చదువుతున్నాడు.. ఇతను కూడా చెస్ క్రీడాకారుడు. ఎనిమిదేళ్ల వయసున్న కృతి కల్లూరు ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతోంది. చిన్నతనంలో అన్న వద్ద ఆట నేర్చుకున్న చిన్నారి గత ఆరు నెలలుగా ఆన్లైన్లో శిక్షణ పొందుతోంది. తిరువూరులో జన్మించిన తను ఎక్కువగా విజయవాడలో నిర్వహిస్తున్న పోటీల్లో పాల్గొంది. ఇప్పటివరకూ అండర్-7లో ఎనిమిది. అండర్-3లో అయిదు. పతకాలు అందుకుంది.

చలాకీగా ఉండే కృతిప్రీతిక ఇతర రంగాల్లోనూ రాణిస్తోంది. ఇంగ్లిష్, హిందీ భాషలను బాగా మాట్లాడుతుంది. సొంతంగా యూట్యూబ్ ఛానెల్లో పౌరాణిక కథలు చెబుతుంది. పాటలు పాడుతుంది. ఏకపాత్రాభినయం అభినయిస్తోంది.



## ప్రేమతో ఏది పెట్టినా

# పరమాన్నమే

- రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**రఘునాథపాలెం, నవభూమి, ఫిబ్రవరి 16**: జొన్న రొట్టె.. కొరివి పచ్చడి అంటే నాకు ఎంతో ఇష్టం.. ప్రేమతో ఏది పెట్టినా అది పరమాన్నమే...మీ ఆతిధ్యం నాకు సంతోషాన్నిచ్చిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రఘునాథపాలెం మండలం పుటానితండాలో ఆదివారం జరిగిన మూడ్ బాలాజీ కుమార్తె వివాహా రిసెప్షన్ వేడుకకు హాజరైన ఆయన వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. జొన్నరొట్టెలు తింటూ కాసేపు అక్కడి నాయకులతో సరదాగా ముచ్చటించారు.



## మధ్యాహ్న భోజన పథకం

# విధి విధానాలు

- పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్



**కొత్తగూడెం ఫిబ్రవరి 16 నవభూమి ప్రతినిధి:** మధ్యాహ్న భోజన పథకం అమలు, విధి విధానాలను ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తోన్న మధ్యాహ్న భోజన పథకం అమలు మరింత మెరుగైన రీతిలో, సమర్ధవంతంగా నిర్వహించేందుకుగాను కార్యాచరణ పథకాన్ని తయారు చేసే క్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ను ప్రత్యేక పరిశీలన చేసి నివేదికలు సమర్పించాలని కోరిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మధ్యాహ్నం భోజన పథకం అమలు అయ్యే విధానం పాఠశాలల స్థాయి నుండి హాజరు, రోజువారి హాజరు రిపోర్టుల సమర్పణ, ఎంఈఓ కార్యాలయాల్లో సిద్ధం చేసే బిల్లుల వివరాల గురించి కలెక్టర్ పరిశీలించారు. కొత్తగూడెం విద్యాధికారి కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథక లక్ష్యాలు- అమలు విధానాలు- పాఠశాల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఏ విధంగా రిపోర్టులు పంపిస్తున్నారు. బిల్లులు వాటి మంజూరుకు సంబంధించిన పూర్తి వివరాలను విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి, కొత్తగూడెం ఎంఈఓ ప్రభు దయాల్, ఫైనాన్సు అధికారి శ్రీనివాస్ రావు లను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉన్న లోపాలను అధిగమిస్తూ మరింత సమర్ధవంతంగా ఎలా అమలు చేయాలని విషయం కులంకషంగా చర్చించారు. మధ్యాహ్న భోజన పథకం మెరుగైన రీతుల్లో అమలయ్యేలా, బిల్లులు మరింత వేగంగా మంజూరు అయ్యేలా కార్యాచరణ ప్రణాళికను కలెక్టర్ స్వయంగా రూపొందించారు. ఈ మేరకు కలెక్టర్ మరింత సమర్ధవంతంగా మధ్యాహ్న భోజన పథకం అమలు అయ్యేలా ప్రభుత్వానికి తగిన సిఫారసులు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ, కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# తాటిపల్లి రెసిడెన్సిలో అగ్నిప్రమాదం



**కొత్తగూడెం ఫిబ్రవరి 16 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం పట్టణం లోని రైతుబజార్ రోడ్డులోని తాటిపల్లి రెసిడెన్సి లాడ్జి లో ఆదివారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. లాడ్జి లో రూముల్లో ఉన్నవాళ్లు, రెస్టారెంట్ లో ఉన్నవాళ్లు భయంతో బయటకు పరుగులు తీశారు. చుట్టు పక్కల వాళ్లు కూడా తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. పొగతో ఉక్కిరి బిక్కిరి అయ్యారు. అద్దాలు పలగొట్టి లోనికి ప్రవేశించిన అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపులోకి తెచ్చారు. లాడ్జిలో సూట్ రూమ్ బుక్ చేసిన చెన్నై కి చెందిన ప్రొఫెసర్ ఉదయమే డోర్ లాక్ చేసి వెళ్లాడు. సూట్ రూమ్ లో షార్ట్ సర్క్యూట్ మంటలు వ్యాపించినట్టు తెలుస్తుంది. లాడ్జి మొత్తం పొగ వ్యాపించి నల్లగా మారిపోయింది. సుమారు రూ. 4.90లక్షలు ఆస్తి నష్టం వాటిల్లిందని సమాచారం. పట్టణ నడిబొడ్డున ఉన్న ఈ లాడ్జిలో దాదాపు 30 పైగా రూములు ఉన్నాయి. నిత్యం రద్దీగా ఉంటుంది. లాడ్జి లో ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే మంటలు అదుపు చేసే వ్యవస్థ లేదని సమాచారం. మంటలు వ్యాపించగానే అదుపు చేసే ఫైర్ సేఫ్టీ పరికరాలు లేకపోవడం గమనార్హం. యజమాన్యం కనీస ప్రమాణాలు కూడా పాటించడం లేదు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. దాదాపు కొత్తగూడెం పట్టణంలో వ్యాపార సముదాయాల్లో ఎక్కడ కూడా ఫైర్ సేఫ్టీ కనపడటం లేదు. అధికారులు దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ ఆపరేషన్ లో అగ్నిమాపక అధికారి కొండా పుల్లయ్య, సిబ్బంది శివకృష్ణ, చల్ల హరీష్, రాకేష్, ఉదయ్ పాల్గొని మంటలను అదుపు చేశారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం

- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, టియుసిఐ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కే సూర్యం
- కొత్తగూడెంలో కార్మిక ప్రదర్శన







**కొత్తగూడెం ఫిబ్రవరి 16 నవభూమి ప్రతినిధి:**–ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభ కొత్తగూడెం ఉర్ధ్ఘాఫర్ లో ఆదివారం ఆర్ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. మహాసభకు ముందు రైల్వే స్టేషన్ నుండి ఉర్ధ్ఘాగర్ వరకు కార్మిక, కళాకారుల ప్రదర్శన, చాలా ఉత్సాహంగా జరిగింది. యూనియన్ జెండాను ఆర్ మధుసూదన్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రారంభ ఉపన్యాసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పాల్గొని మాట్లాడుతూ దేశంలో తెలంగాణ రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక పాలన జరుగుతుందన్నారు. కేంద్రం పేరుతో రాష్ట్రం పేరుతో కేంద్ర స్కీములో పనిచేస్తున్న ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం తదితర రంగాల కార్మికులకు కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులు రిటైర్డ్ బెనిఫిట్ కార్మికులకు ఇవ్వడం లేదని ఈ బడ్జెట్లో ఆ ప్రాధాన్యత లేదని దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా ప్రజలు కార్మికులకు వరగబెట్టింది ఏమీ లేదని అన్నారు. ఈరోజు ప్రజలు కార్మికులు ఈ దేశంలో సుఖ సంతోషాలతో లేరని వారి సమస్యలు ఎడల ప్రభుత్వాలు పట్టించుకున్నటువంటి పాపన పోవడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సూర్యం పాల్గొని మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఉచితాలు ఇవ్వొద్దు ఆనటం తగదు అన్నారు. నేడు కూలి వాళ్లు దొరకడం లేదన్నారు. కనీస వేతనం ఇవ్వకుండా రైతు కూలీ కార్మికులకు చట్టాలు చేయకుండా వేతన ఫిక్స్ చేయకుండా న్యాయమూర్తులు ఇలా మాట్లాడడం సరికాదన్నారు. కోట్ల రూపాయలు బ్యాంకులకు ఎగ్గొట్టి విదేశాలకు పారి పోతున్న వారి మీద సుప్రీంకోర్టు ఉదాసీనంగా ఉండడం సరికాదన్నారు సుమోటోగా కేసు తీసుకుని బ్యాంకులకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో పనిచేస్తున్న కార్మిక వర్గానికి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చి కార్మికులకు ఎనిమిది గంటలు పని లేకుండా సమ్మె హక్కు లేకుండా చేయడం సరికాదు అన్నారు కార్మికులకు కనీస వేతనం పెరుగుతున్న ధరలకనగుణంగా 26వేల రూపాయలు ఇవ్వవలసి ఉండగా నామమాత్ర వేతనాలతో ఇలా కార్మికులను అర్ధాకలితో అలమటిస్తుంటే, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. ఈ మహాసభలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు, గడిపల్లి కృష్ణా ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలు రద్దు చేయటం సరికాదు అన్నారు. సంఘం పెట్టుకునే హక్కు బ్రిటిష్ ప్రభుత్వంలో కొట్లాడి సాధించుకున్నారని ఇప్పుడు కాలరాయడం సరైనది కాదని వారన్నారు. మహాసభలో అరుణోదయ కళాకారుల ఆటపాట మహాసభకు వచ్చిన కార్మికులను అలరింపజేశాయన్నారు. మహాసభ ప్రారంభానికి అధ్యక్షులు సంతాప తీర్మాన్నని ప్రవేశపెట్టగా కార్మికులు రెండు నిమిషాలు మావునంపాటించి సంతాపాన్ని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి గోపాలరావు, జిల్లా ఉపాధ్యక్షులు, రమేష్, కోశాధికారి సతీష్, చంద్రశేఖర్, రాజశేఖర్ పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు, శేషయ్య వేల్పుల రమేష్, గురునాథం, కోరం శాంతయ్య జరుపుల సుందర్, మల్సూర్, సిద్దు, రాజేందర్, కుమార్, భారతి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్





**పాల్వంచ ఫిబ్రవరి 16 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మున్సిపల్ పరిధిలోని కరకవాగుకు సమీపంలో ఉన్న ఫిల్టర్ బెడ్ ను ఆదివారం మున్సిపల్ కమిషనర్ సుజాత పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిల్టర్ బెడ్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరా, నాణ్యత ప్రమాణాలను ఆమె తనిఖీ చేశారు. సిబ్బందిని ఎప్పటికప్పుడు ఫిల్టర్ బెడ్లు శుభ్రం చేయాలని నీటి సరఫరా విషయంలో ఎప్పటికప్పుడు ట్యాంకులు చెక్ చేసుకోవాలని, ప్రజలకు సమయానికి మంచినీటిని అందించాలని ఆదేశించారు.

## లక్ష్మీ నివాస్ వెంచర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని






**పాల్వంచ ఫిబ్రవరి 16 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ లోని గొల్లగూడెంలో గల విద్యుత్ నగర్ కాలనీలో ఆదివారం కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, శ్రీ లక్ష్మీనరసింహ డెవలపర్స్ వారి ఆధ్వర్యంలో రూపొందించిన శ్రీ లక్ష్మీ నివాస్ వెంచర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాపా కృష్ణమోహన్ అధ్యక్షత వహిస్తూ, ఈ వెంచర్లో స్థలం కొన్న వారందరికీ సకల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ సుధాకర్, మార్కండేయ, టీఆర్వకెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్, టీఆర్వకెఎస్ నాయకులు పాల్వంచ పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి



**కొత్తగూడెం ఫిబ్రవరి 16 నవభూమి ప్రతినిధి:** సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# సేవాలాల్ జయంతి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్





**జూలురుపాడు, ఫిబ్రవరి 16 (నవ భూమి ప్రతినిధి):**–బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలను మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామంలో ఘనంగా అధికారికంగా ఆదివారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా వైరా నియోజక వర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొన్నారు. బంజార సంప్రదాయ పద్ధతిలో జరిగిన బోగ్ బండార్ పూజా కార్య క్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతాబ్దాల క్రితం సంత్ సేవాలాల్ పాటించి బోధించిన సంత్ బోధనలు నేటికీ అనుసరణీయమని వెల్లడించారు.ఆయన బోధించిన అహింస,సత్యం,శాంతి మూల సూత్రాల ద్వారా సమాజంలో నేటికీ సామరస్యానికి ప్రతీకగా నిలిచాయని అదే మానవులను సోదర భావం తో కలసి మెలసి జీవించేలా చేస్తున్నాయని అన్నారు.ప్రతి ఒక్కరు సంత్ బోధనలు ప్రకారం నడుచుకోవాలని పిలుపునిచ్చారు.సేవాలాల్ పూజారులు,సంప్రదాయ తల పాగాలుతో ఆకర్షణీయంగా నిలిచారు.మహా బొగ్ బండారో పూజా కార్య క్రమాన్ని నిర్వహించిన గణేష్ మహారాజ్ ను సన్మానించారు. ఈ కార్య క్రమంలో మండల అధికారులు తహాశీల్దార్ స్వాతి బిందు, ఎం పి డి ఓ కరుణాకర్ రెడ్డి, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకట రెడ్డి,మంగీలాల్,మధు,వేల్పుల,అల్లాడి నరసింహారావు, ధరావత్ రాంబాబు,లచ్చు, సిపిఎం పార్టీ వైరా నియోజక వర్గ నాయకులు వీర భద్రం, సేవాలాల్ పూజారులు సంప్రదాయ తల పాగాలుతో ఆకర్షణీయంగా నిలిచారు. బంజార ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

**చేగుంట ఫిబ్రవరి 17 నవభూమి:–** చేగుంట.. చేగుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి తడుపునూరి నాగరాజు ద్వితీయ కుమారుడు టి కుష్వంత్, తనుజల వివాహము వేములవాడ వాసవి ఆర్యవైశ్య సత్రంలో జరిగింది. వివాహ వేడుకల్లో వేములవాడ శాసనసభ్యులు కాంగ్రెస్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, అయిత పరంజ్యోతి, చేగుంట సొసైటీ డైరెక్టర్ రఘురాములు, నమస్తే తెలంగాణ విలేకరి చలపతి, ఆంధ్రజ్యోతి విలేఖరి సుధాకర్, నవభూమి విలేకరి ఎల్లం, రామలింగం తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



# వనవాసీకి 50 కేజీల బియ్యం వితరణ

## అందచేసిన పూర్వ విద్యార్థులు



**చర్ల ఫిబ్రవరి 16 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం విద్యార్థులకు చర్ల మండలం కేశవాపురం గ్రామస్తులు తుర్రం ఆదినారాయణ 50 కేజీల బియ్యం, కూరగాయలు, అరటిపండ్లు, స్వీట్స్ అందచేసారు. తన సోదరుడు, శ్రీరామ విద్యానిలయం పూర్వ విద్యార్థి తుర్రం శేషుబాబు వివాహం సందర్భంగా వితరణ అందచేసారు. ఆదివారం విద్యార్థి నిలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబుకు వితరణలను అందచేసారు. ఈ సందర్భంగా శోభన్‌బాబు మాట్లాడుతూ సంస్థకు చెందిన బాగ్యనగర్ పూర్వ విద్యార్థులు తమ రుణం తీర్చుకునేందుకు వితరణ అందచేయడం అబినందనీయమన్నారు, గిరిజన విద్యార్థుల అభ్యున్నతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు పూర్వ విద్యార్థుల వితరణ పట్ల విద్యార్థి నిలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో మల్లెల అభిలాష్, సోడి రాంబాబు, వగ్గిల రాజ్ కుమార్, మోసం రాంబాబు, ఉయిక సంపత్ కుమార్, బందం నవీన్, కృష్ణ సాగర్, వంక పూర్ణచందు, తుర్రం శేషు, శివుడు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన పెద్దమ్మ గుడి



**పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 16 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం- జగన్నాపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుం దే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్న అన్నప్రాశనలు వాహన పూజలు తలనీలాలు అమ్మవారికి ఒడి బియ్యం చీరలు కనుములు తదితర మొక్కులను చెల్లించుకుని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములనుస్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్ రజనీకుమారి సిబ్బంది పర్యవేక్షించారు.

# ఘనంగా షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 16, నవభూమి** :-తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ జన్మదిన సందర్భంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి సయ్యద్ ఫషీ హుస్సేన్ మహమ్మద్ షబ్బీర్ అలీ కి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాశించారు.

# పాల్వంచలో పలు శుభకార్యాల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల







**పాల్వంచ ఫిబ్రవరి 16 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ పట్టణ, మండలాల్లో ఆదివారం జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని ఆశీర్వదించారు. పాల్వంచ నవభారత్ లోని కాంట్రాక్టర్ చెరుకూరి శేఖర్ బాబు కుమారుని వివాహ రిసెప్షన్ సందర్భంగా కొత్వాల పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు. గొల్లగూడెం (కొమ్మగూడెం) లో కాపా కృష్ణమోహన్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనివాస్ డెవలపర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నిర్వాహకులను అభినందించారు. పాత పాల్వంచ అక్కల రాంబాబు మనుమడి పుట్టినరోజు ఫంక్షన్ లో పాల్గొని, చిరంజీవిని ఆశీర్వదించారు. పాల్వంచ నవభారత్ నివాసి దోర్నాల వెంకటేశ్వరరావు మనుమడు, మనుమరాలుల ఫంక్షన్ లో కొత్వాల పాల్గొని, చిరంజీవులను ఆశీర్వదించారు. పాత పాల్వంచలో మొగిలిశెట్టి రామకృష్ణ స్వగృహంలో ఉప్పలమ్మ పూజల్లో పాల్గొని, పూజలు చేశారు. పాండురంగాపురంలోని స్వరాజ్య లక్ష్మి గృహంలో జరిగిన పూజల్లోలి అయన పాల్గొన్నారు. పాల్వంచలోని ప్రముఖ న్యాయవాది అనుబ్రోలు రాంప్రసాద్ కుమార్తె వివాహం సందర్భంగా కొత్వాల పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు. పాత పాల్వంచ లోని జంపాల వెంకటనర్సయ్య (బాబు) దశదిన కర్మల్లో పాల్గొని, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుసుకున్న దొండపాటి





**జూలురుపాడు,ఫిబ్రవరి 16 (నవభూమి ప్రతినిధి):**ఎమ్మెల్సీ,తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్,భద్రాచలం మాజీ ఎంఎల్‌ఏ పొదెం వీరయ్యను శనివారం భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలానికి చెందిన దొండపాటి శ్రీనివాసరావు(వాసు) రాజధానిలో ఎంఎల్‌ఏ క్వార్టర్స్ లో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికే ఆదర్శ ప్రాయమైన పథకాలు బి సి కుల గణన, మూడు దశాబ్దాలుగా దళితుల మధ్య నలుగుతున్న వర్గీకరణ కు సమస్యకు సహేతుకమైన పరిష్కారాన్ని చూపి సామాజికంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి శుభాభినందనలు తెలిపారు.ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు రాష్ట్ర రైతాంగానికి రైతు భరోసా,భూమిలేని కూలీలకు ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు పథకాలను ప్రారంభించి అసలైన ప్రజా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో గెలిపించి విజయ దుందుభి మోగించాలని పిలుపు ఇచ్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి

## ■ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి కుంజ కృష్ణ

**ములకలపల్లి ఫిబ్రవరి 16 నవభూమి:** ఆరు గ్యారంటీలో అమలు కోసం, ప్రజాస్వామిక హక్కుల కోసం చలో హైదరాబాద్ లో ఈనెల 20న జయప్రదం చేయండని మండలంలో న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఆరు గ్యారంటీల అమలు కొరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ములకలపల్లి మండలం గుట్టగూడెం, రాచన్న గూడెంలో గ్రామాలలో పోస్టర్ ఆవిష్కరణలు చేశారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ములకలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి కుంజ కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న ఇప్పటివరకు ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ఆరు గ్యారెంటీలు 4260 హామీలు ఇచ్చి వాటి అమలు కోసం ప్రయత్నాలు కూడా చేయడం లేదని ఆయన అన్నారు. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం విసిగిపోయిన జనం ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు ఇస్తారని ఆశతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దినెక్కించారని ఆ విషయాన్ని మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలకు పూనుకోవడం లేదని ఆయన అన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్, పోడు భూముల పట్టాలు, సీతారామ ప్రాజెక్టు నీళ్ళు,ఆరోగ్యశ్రీ



లాంటి పథకాలు ఆచరణలో కూడా లేవని ఆయన అన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకున్న పోడు భూములను సాగుదారులకు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ జిల్లాలో ప్రవహిస్తున్న సీతారామ ప్రాజెక్టు నీళ్ళు ఈ జిల్లాకు ఇచ్చిన తర్వాత బయట ప్రాంతాలకు తరలించాలని ఆయన కోరారు.ఆరు గ్యారెంటీలు 420 హామీల అమలుకై ప్రజలంతా అధిక సంఖ్యలో ఈనెల 20 న హైదరాబాద్ కార్యక్రమానికి పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ నాయకులు వంక సురేష్, దుబ్బ వెంకటేష్, మడిమి చంద్రం, భాస్కర్, లక్ష్మి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

# చదువే తల రాతను మార్చుతుంది డాక్టర్ ప్రభు దయాల్

## అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ సందర్శన



**కొత్తగూడెం ఫిబ్రవరి 16 నవభూమి జిల్లా బ్యూరో:**-కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోగల మార్వాడి క్యాంప్ ప్రాంతంలో నిర్వహించబడుతున్న అర్బన్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను మండల విద్యాశాఖాధికారి డాక్టర్ ప్రభుదయాల్ ఆదివారం సందర్శించారు. కడు బీద విద్యార్థులు, వీధిబాలురు, పాక్షికంగా తల్లిదండ్రులను కోల్పోయిన బాలురు ఇక్కడ విద్యనభ్యసిస్తున్నారు. విద్యార్థులకు నీతి కథలను, మహానుభావుల చరిత్రలను వివరించారు. చదువుకు గల శక్తిని వివరించారు. తాను చిన్నతనంలో పడిన ఇబ్బందులను వివరించి కేవలం చదువు కోసం చదువుకోవడం ద్వారానే ఈ ఉన్నత స్థితిలో ఉన్నట్లు చిన్ననాటి జ్ఞాపకాలను వివరించారు. చదివే తలరాతను మార్చుతుందని స్పష్టం చేశారు. ఇటీవలే పాఠశాలలో చేరిన ఆరేళ్ల ప్రాయం గల అజయ్ తల్లిదండ్రులను కోల్పోవడం వలన, అజయ్ అవసరం మేరకు నూతన వస్త్రాలు, దుప్పటి, తువాలు అందజేస్తూ చక్కగా చదువుకోవాలన్నారు. అందరినీ క్రమశిక్షణతో చక్కగా చదువుకోవాలని సూచించారు.

# పెండింగ్ స్కాలర్ షిప్పులను విడుదల చేయాలి

**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 16:** గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న రియాంబర్స్మెంట్, స్కాలర్ షిప్పు నిధులను వెంటనే విడుదల చేయాలని పి డి ఎస్ యు గార్ల మండలం కార్యదర్శి ఎం. మహేష్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలం పరిధిలోని మద్ది వంచలో ఆదివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులు ఫీజు రియాంబర్స్మెంట్ పై ఆధారపడి డిగ్రీ , పీజీ, ఇంజనీరింగ్, ఫార్మసీ కోర్సులు చేస్తున్నారని, గత మూడు సంవత్సరాలుగా ఫీజు రియాంబర్స్మెంట్ పెండింగ్ నిధులు విడుదల చేయకపోవటం వలన విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. కోర్సులు పూర్తైన సర్టిఫికెట్స్ కాలేజీలలో ఉంటున్నాయని, పై చదువులు, ఉద్యోగ అవకాశాలను లక్షలాది మంది విద్యార్థులు కోల్పోతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులపై ఫీజుల భారం పడుతుందని, కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలు ఫీజు రియాంబర్స్మెంట్ డబ్బులు కట్టాలని విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని, విద్యార్థులకు సంబంధించిన నిధులు విడుదల చేయకపోవటం సరైంది కాదని వెంటనే ఫీజు రియాంబర్స్మెంట్ నిధులు మంజూరు చేయాలని, రాబోయే బడ్జెట్ సమావేశంలో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని, మాటలు చెప్పి కాలం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా విద్యారంగ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పవన్, అరుణ్ ,ఆకాష్ , పృథ్వీ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు




# ఇల్లెందు పట్టణంలో పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కోరం

**ఇల్లెందు టౌన్ ఫిబ్రవరి 16 నవభూమి ప్రతినిధి:** మున్సిపల్ పరిధిలోని పలు కుటుంబాలను ఆదివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శించారు. వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకుడైన ఘన్ శ్యామ్ కుటుంబాన్ని, హరిహర క్షేత్రం ఆలయ డైరెక్టర్ బొందిలి విజయ గారి వదిన చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగినది. దో నెంబర్ బస్తీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకుడు గౌస్ మోకాళ్ళ శస్త్ర చికిత్స చేసుకొని వచ్చినదుకు వారిని పరామర్శించటం జరిగింది. ప్రముఖ వ్యాపారావేత జూగుల్ కిషోర్ సోదరుడు దినదాయల్ ఖండేల్ వాల్ ఆరోగ్య%శీ% బాగాలేదని తెలుసుకొని వారిని పరామర్శించటం జరిగినది. కూరగాయల వ్యాపార వేత్త భాస్కర్ కుమారుడు చనిపోవటం జరిగినది, వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు వసంత్ మేనత్త ఆవునూరి ఈశ్వరమ్మ చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బోళ్ళ సూర్య%శీ%, చిల్లా శ్రీనివాసరావు, పింగళి నరేస్, శంకర్, కానతల వసంత్ కుమార్, పెండల రాజు తదితరులు పాల్గొన్నారు









# జమలాపురంలో ఘనంగా శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలు





**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 16 :** మండల పరిధిలోని జమలాపురం గ్రామంలోని ఎస్టి (బంజారా) కాలనీలో శ్రీసంత్ సేవాలాల్ మందిర ప్రాంగణం నందు ఆదివారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను సేవాలాల్ కమిటీ నాయకుడు భూక్య బాలాజీ ఆధ్వర్యంలో తండావాసులు ఘనంగా నిర్వహించారు.కాలనీవాసులు సేవాలాల్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలవేసి తమ ఆరాధ్య దైవానికి భక్తి శ్రద్ధలతో పూజా కార్య క్రమాలు నిర్వహించారు.మహిళలు పొంగళ్ళు చేసి నివేదన చేశారు.యువకులు డీజే లు ఏర్పాటుచేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ జాతికి చేసిన సేవలను పలువురు కొనియాడారు.బాలాజీ మాట్లాడుతూ శనివారం జరగవలసిన కార్యక్రమం తండాలో వ్యక్తి మృతి చెందడంతో ఆదివారం నిర్వహించినట్లు తెలిపారు.తండాలోని ప్రజలందరూ సన్మార్గంలో నడుచుకోవాలని ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలని జాతి హక్కుల కోసం పనిచేయాలన్నారు. జమలాపురం ఎస్టీ కాలనీలో నిర్మిస్తున్న సేవాలాల్ ఆలయం త్వరలో పూర్తి కానున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మూడ్ బాలాజీ,గూగులోతు బాలు, వీరన్న,భూక్యవెంకీ,ధరావత్ గోపి, నూనవత్ లక్ష్మణుడు,కుమార స్వామి, భూక్య వెంకన్న,రవి,గాంధీ,బానావత్ శివ,భుఖ్య శ్రీను,ధరావత్ వెంక,తదితర తండా యువకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యకు 20 శాతం బడ్జెట్‌ను కేటాయించాలి

- నాణ్యమైన విద్య యువత సాధికారత కోసం ఎస్ఐఓ కట్టుబడి ఉంది
- ఎమ్మెల్యే కూనంనేనిని కలిసి వినతి పత్రం అందజేసిన ఎస్ఐఓ విద్యార్థి సంఘం



**కొత్తగూడెం ఫిబ్రవరి 16 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం విద్యకు బడ్జెట్ ను కేటాయించాలనీ ఎస్.ఐ.ఓ పట్టణ అధ్యక్షుడు మీర్జా వహీద్ అలీ బేగ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనీ సాంభశివరావు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎస్.ఐ.ఓ ప్రతినిధి బృందం మాట్లాడుతూ రాబోయే 2025-26 తెలంగాణ బడ్జెట్ సెషన్ లో విద్యా బడ్జెట్‌ను పెంచడానికి కీలక సిఫార్సు చేయాలని , రాష్ట్ర బడ్జెట్‌లో 20శాతం విద్యకు కేటాయించేలా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని, స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని, సాంకేతిక విద్య అందించి ,యువత నైపుణ్యాభివృద్ధికి కృషి చేయాలని, పెండింగ్‌లో ఉన్న విద్యాసంస్థలు మరియు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న 72, 220 పోస్టుల భర్తీ చేయాలని, తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థుల సాధికారత కోసం మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకం చేపట్టాలని , ప్రభుత్వ పాఠశలల్లో, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనలు కృషి చేయాలని, సాంకేతిక విద్యా విస్తరణ, జిల్లా స్థాయి క్రీడలు మరియు నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు చేసి తక్షణ అవసరాలను తీర్చిదిద్దేందుకు కృషిచేయాలనీ ప్రతినిధి బృందం కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎస్.ఐ.ఓ చేపట్టిన ఆందోళనలను అభినందిస్తూ రానున్న బడ్జెట్ సెషన్‌లో బడ్జెట్ విధాన నిర్ణేతల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షరీఫ్ వైస్ ప్రెసిడెంట్ జె.ఐ.హెచ్ మరియు మొహమ్మద్ సమీర్ యూనిట్ సెక్రటరీ, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

# 23వ శ్రీ అష్టలక్ష్మి యాగం కరపత్రాల ఆవిష్కరణ

## పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాచలం పిబ్రవరి 16 నవభూమి ప్రతినిధి:** స్థానిక రెడ్డి సత్రం నందు మార్చి 12వ తేదీ నుంచి 23వ తేదీ వరకు కూనవరం రోడ్డు పాతగుండాల జాతీయ రహదారి 30 భద్రాచలం నుండి 4 కిలోమీటర్ల దూరంలో రోడ్డు సమీపంలో 23వ శ్రీ అష్టలక్ష్మి యాగం చేసేందుకు కరపత్రాలను ఆవిష్కరణ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పట్టణ ప్రముఖుల ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. స్వామీజీ మాట్లాడుతూ లోక కళ్యాణార్థం చేసే ఈ బృహత్తరమైన కార్యక్రమంలో మహిళలు పిల్లలు జంటలు జంటలుగా కుటుంబ సమేతంగా వచ్చి ప్రతిరోజు కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా తెలిసినవారు. వారి ద్వారా వారు బంధువులకు కూడా తెలియపరిచేలా చేయాలని ప్రజలని కోరారు మహిళల కొరకు సుమంగళి యాగం, కుంకుమార్చన కార్యక్రమం ఉన్నది. అలాగే విద్యార్థుల కొరకు హయగ్రీవ యాగం, వారికి ప్రతిమలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతిరోజు కూడా యజ్ఞం జరిగే సమయంలో అన్న ప్రసాదాన్ని స్వీకరించవచ్చని భక్తులని కోరారు. 12 రోజులు కూడా విశేషమైన యజ్ఞం జరుగుతుందని, అందులో తమ తమ వంతుగా అక్కడికి విచ్చేసి విశేషమైన సేవలను కూడా అందించవచ్చని అష్టలక్ష్మి అనుగ్రహాన్ని పొందాలని స్వామీజీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థపకాచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథ చార్య స్వామి, ప్రముఖ స్వచ్ఛంద సేవకులు గాదె మాధవరెడ్డి, నక్క భాస్కరరావు, నాయకులు, వెంకటరెడ్డి, యల్ వెంకటేశ్వర్లు, దార బాలాజీ, అష్ట లక్ష్మీ వైభవ దీపిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో ప్రవేశ సిఓఈ పరీక్ష విజయవంతం



**భద్రాచలం ఫిబ్రవరి 16 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో ఆదివారం నిర్వహించిన గిరిజన గురుకులాల సిఓఈ ఎంట్రన్స్ పరీక్ష విజయవంతంగా ముగిసింది. ఉభయ ఖమ్మం జిల్లా పరిధిలోని విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మొత్తం 395 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, 375 మంది పరీక్షలు రాశారని, 20 మంది గైర్హాజరయ్యారని సిఓఈ ఎంట్రన్స్ పరీక్ష చీఫ్ సూపరిండెంట్, భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి. పుణ్యవతి తెలిపారు. మొత్తం 14 మంది పరీక్షల ఇన్విజిలేటర్లు తమ విధులు నిర్వహించారు. గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి, రీజనల్ అబ్జర్వర్ కే.నాగార్జున రావు పరీక్షా కేంద్రాన్ని సందర్శించి వివరాల అడిగి తెలుసుకున్నారు. పరీక్ష సెంటర్ అబ్జర్వర్ గా బి. కృష్ణ వ్యవహరించారు. పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.

# సైక్లింగ్ పోటీలో సత్తా చాటిన సెయింట్ జోసెఫ్ విద్యార్థి



**కొత్తగూడెం ఫిబ్రవరి 16 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సైక్లింగ్ పోటీలను నిర్వహించారు ఇందులో రెండు కిలోమీటర్లు, 10 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో నిర్వహించిన సైక్లింగ్ పోటీలో రుద్రంపూర్ సెయింట్ జోసెఫ్ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న మంద భవిత్ మెడల్ ను సాధించాడు ఈ పోటీలను విద్యానగర్ కాలనీ నుండి బైపాస్ రోడ్డు వరకు రెండు కిలోమీటర్ల దూరాన్ని నిర్దేశించారు, నిర్దేశించిన లక్ష్యాన్ని మంద భవిత సునాయాసనంగా చేరుకొని మొదటి బహుమతిని అందుకున్నాడు, విజేతకు ప్రశంస పత్రంతో పాటు మెడల్ను అందజేశారు నిర్వాహకులు

# సైక్లింగ్ కాంపిటీషన్స్ ప్రారంభించిన కలెక్టర్



**కొత్తగూడెం ఫిబ్రవరి 16 నవభూమి ప్రతినిధి:** ఆదివారం ఉదయం కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామవరం బస్ బైపాస్ రోడ్డు వద్ద నుండి ప్రారంభమైన జిల్లాస్థాయి సైక్లింగ్ కాంపిటీషన్స్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 40 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్ అందజేత



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 16 :** మండల పరిధిలోని సకినవీడు గ్రామానికి చెందిన ముద్ర గడ్డ శ్రీను కు మంజూరైన సీఎం సహాయనిది చెక్కును గ్రామ కాంగ్రెస్ నాయకులు పసుపులేటి వెంకట నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరమ్మ కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా వెంకట నారాయణ మాట్లాడుతూ ముద్రగడ్డ శ్రీను అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకొని వైద్యానికైనా ఖర్చులు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పించాలని దరఖాస్తు చేసుకొనగా ప్రభుత్వం నుండి మంజూరైన సహాయనిధి చెక్కు బాధితుడు శ్రీనుకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాగేందర్ రెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

# భద్రాద్రి వాసి విజయ్‌కి లెక్చరర్ ఉద్యోగం

## గతంలో టిజిటి, పిజిటి ఉద్యోగాలు చేసిన విజయ్



**భద్రాచలం ఫిబ్రవరి 16 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం పట్టణానికి చెందిన మోతుకూరి విజయ్ కు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్ పోస్టు లభించింది. ఇటీవల టీఎస్పీఎస్సీ నిర్వహించిన జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీలో రాజనీతి శాస్త్రం, పౌరశాస్త్రం సబ్జెక్టులో విజయ్ జూనియర్ లెక్చరర్ గా ఎంపిక అయ్యాడు. టీఎస్పీఎస్సీ రెండు రోజుల క్రితం నిర్వహించిన పోస్ట్ ఎలాటెడ్ కౌన్సిలింగ్ లో అదిలాబాద్ జిల్లా బేల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సివిక్స్, పౌరశాస్త్రం సబ్జెక్ట్ లెక్చరర్ గా పోస్టింగ్ లభించింది.  2018 టీఎస్పీఎస్సీ ద్వారా టీజీటీ సోషల్ టీచర్ గా నియమితులైన విజయ్, 2019లో టిఆర్ఇఐఆర్బి ద్వారా పిజిటి సోషల్ ఉద్యోగం సాధించారు. ఇటీవల నిర్వహించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీలో కూడా జూనియర్ లెక్చరర్ పోస్టును విజయ సాధించటం గమనార్హం. ఇప్పటికే మూడు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించిన ఇటీవల టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్ -1 పరీక్షల్లో కూడా మెయిన్స్ కు అర్హత సాధించిన గ్రూప్-1 ఫలితాలు కోసం ఎదురు చూస్తున్నాడు. విజయ్ ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు భద్రాచలం ఇందిరా పబ్లిక్ స్కూల్ లో చదువుకున్నాడు. పదవ తరగతి భద్రాచల మైథిలి స్కూల్లో చదువుకున్నాడు. డిగ్రీ భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పీజీ పొలిటికల్ సైన్స్ ఉస్మానియా ఆర్ట్స్ కాలేజ్ హైదరాబాద్ లో విద్యనభ్యసించాడు. బిఈడి మెదక్, ఎంఈడి కేయు వరంగల్ లో పూర్తి చేశాడు. ఇప్పటికే రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన విజయ్, తన 46వ వేట కూడా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించటం గొప్పదైన విషయమని, సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదు అని విజయ్ నిరూపించాడని, ఇది స్ఫూర్తిదాయకమైన విజయమని. విజయ్ స్నేహితుడు, క్లాస్మేట్, నెహ్రూకప్ బాలయోగి ప్రశంసించారు

# పిఎసిఎస్ అధ్యక్షుల పదవికాలం పెంపుపై అనుమోలు హర్షం



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 16 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షుల పదవీకాలం ఆరు నెలలు పొడిగించడంతో అయ్యవారి గూడెం పిఏసిఎస్ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తు హర్షం వ్యక్తం చేశారు. ప్రాథమిక సహకార సంఘాలకాల పరిమితి పూర్తి కావడంతో ప్రభుత్వ నిర్ణయంతో మరో ఆరు నెలలు పొడిగింపునకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఉత్తర్వులు జారీ చేయడంతో తమ సొసైటీ పరిధిలోని గ్రామాల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సహకార సంఘాల పదవి కాలం పొడగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయశాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు సహకార సంఘాలకు అందిస్తున్న సహాయ సహకరాలకు ధన్యవాదాలు తెలిపారు. రైతుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రాథమిక సహకార సంఘాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తూ సంఘాల బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. తమకు రైతులకు సేవ చేసే అవకాశం మరో ఆరు నెలలు ప్రభుత్వం పాడిగించినందుకు సంతోషంగా ఉందన్నారు.

# నేటి నుంచి దుండిగల్‌లో కులగణ సర్వే

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 16:**(ను భమేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్  ఈరోజు నుంచి అనగా 16.2 2025 నుండి 28.02. 2025, వరకు స్వీప్  సర్వే , అనగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ  కుల సర్వే,  సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, వివరాలు నమోదు చేసుకోకుండా మిగిలిన వారు ఎవరైనా ఉంటే ఈ 12 రోజులు సర్వే చేయించుకోవచ్చని కమిషనర్  తెలిపారు